మంథని : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలు సరికాదు

- కాంగ్రెస్ పాలనలో పేద విద్యార్థులపై చిన్న చూపు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి టౌన్, అక్టోబర్29: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మంత్రి శ్రీధర్ బాబు అహంకారపూరితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, ముత్తారం కేజీబీవీ విద్యార్థినులు అస్వస్థతకు గురైతే వివరాలు తెలుసుకోకుండా మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. వసతి గృహంలో జరిగిన విషయాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ముత్తారం కేజీబీవీలో మూడు రోజుల క్రితం గడ్డిమందు పిచికారీ చేశారని చెప్పారు. పనిష్మెంట్ పేరిట విద్యార్థినులతో గడ్డి తొలగింపజేయడంతో వారు అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం ఉందన్నారు. గడ్డిమందు కొట్టిన చోట పనిచేసి అస్వస్థతకు గురైతే, మంత్రి శ్రీధర్‌బాబు చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని పేర్కొనడం సరికాదన్నారు. 53 మంది విద్యార్థులు ఒకేసారి అస్వస్థతకు ఎలా గురవుతారని ప్రశ్నించారు. విద్యార్థినుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి..

మంథని, అక్టోబర్ 29: లారీ ఢీకొని చనిపోయిన శైలజ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. మంథనిలోని రాజగృహలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న పదేళ్ల పాటు ఉసరవెల్లిలా రంగులు మారుస్తూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన శ్రీధర్‌బాబు నేడు నియోజకవర్గ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఎవరు చని పోయినా తమ పార్టీకి, తనకు అంట గట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నాడు శవాలతో రాజకీయం చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడెందుకు మాట్లాడడం లేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఎవరైనా ప్రమాదవశాత్తు లారీ ఢీకొని మృతి చెందితే, బాధిత కుటుంబాలకు రూ. 20 లక్షల పరిహారం అందించేలా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. శైలజ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. శైలజ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, పోతుపెద్ది కిషన్, గుజ్జుల రాజిరెడ్డి, ఆరెపల్లి కుమార్, మంథని లక్ష్మణ్, గొబ్బూరి వంశీ, జంజర్ల శేఖర్, సుధాటి రవీందర్‌రావు, నాంసాని సమ్మయ్య, రవీందర్, ఆసిఫ్ పాల్గొన్నారు.

పరామర్శ

ముత్తారం, అక్టోబర్ 29: అడవి సోమన్‌పల్లికి చెందిన గాదర్ల హరీశ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కేడీసీసీబీ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, కమాన్‌పూర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, జంగా వెంకట రెడ్డి ఉన్నారు.

సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, అక్టోబర్29: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ , కుల సర్వే)ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై కలెక్టరేట్‌లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి అధికారులతో సమావేశమయ్యారు. వచ్చే నెల 6 –15 వరకు సర్వే ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. నవంబర్ 10 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్ నమోదు ప్రారంభించి, 25 నాటికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, జడ్పీ సీఈవో రవీందర్, కమిషనర్ ఆకుల వెంకటేశ్, అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించిన వీసీలో కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొనారు.

335 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వానకాలం వడ్ల సేకరణకు జిల్లాలో 335 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 249, ఐకేపీ ఆధ్వర్యంలో 84, హెచ్ఏసీఏ ఆధ్వర్యంలో రెండు కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఎన్యూమరేటర్లకు అవగాహన

కులగణన(సామాజిక – ఆర్థిక) సర్వేపై పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ ఎన్యూమరేటర్లకు అవగాహన కల్పించారు. మేనేజర్ కే శివ ప్రసాద్, ఏఈ సతీశ్ పాల్గొన్నారు.

జూలపల్లి, అక్టోబర్ 29 : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కులగణన సర్వేకు 74 మంది ఎన్యుమరేటర్లను ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు. సమావేశంలో తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జ్యోతినగర్, అక్టోబర్ 29: సమగ్ర కులగణన సర్వేపై ఎన్టీపీసీలోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో ఎన్యుమరేటర్ సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు. ఇక్కడ రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, చంద్రశేఖర్, రామగుండం అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐలు కరుణాకర్, శంకర్‌రావు, సూపరిటెండెంట్ ఆంజనేయులు ఉన్నారు.

సర్వేకు 72 మంది ఎన్యుమరేటర్ల గుర్తింపు

కమాన్‌పూర్, అక్టోబర్ 29: కుల గణన సర్వేపై స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లలిత అధ్యక్షతన మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సెర్ఫ్ సీఏలు, వీవోలు, కార్యదర్శులు హాజరయ్యారు. సర్వే నిర్వహణకు వివిధ విభాగాల్లోని 72 మందిని గుర్తించారు. సదస్సులో తహసీల్దార్ వాసంతి, ఎంపీవో భాస్కర్, ఏఎస్ఓ వేగోలపు శ్రీవాణి, వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ముత్తారం, అక్టోబర్ 29: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేపై ఎంపీడీవో సురేశ్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లతో సమావేశమయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ షరీఫ్ బీ, ఈజీఎస్ ఈసీ రాజేశం, ఏపీఎం పద్మ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాద రావు

కమాన్‌పూర్, అక్టోబర్ 29: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు బానిసై ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని గోదావరిఖని సీఐ నక్క ప్రసాద రావు కోరారు. జూలపల్లి పంచాయతీ పరిధి ముల్కలపల్లిలో కమాన్‌పూర్ పోలీసులు మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. డ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్, ఇతర ఠాణాల ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లీ కూతుళ్ల సజీవ దహనం

- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం
- రత్నాపూర్‌లో విషాదం

మల్లమ్మ(ఫైల్)

పోశమ్మ (ఫైల్)

రామగిరి, అక్టోబర్ 29 : దినసరి పనికి వెళ్లి రాత్రి ఇంటికి చేరుకున్న తల్లీకూతుర్లు అనుకోనిరీతిలో మృత్యుఒడికి చేరారు. సోమవారం రాత్రి ఒకే మంచంపై నిద్రిస్తుండగా, షార్ట్‌సర్క్యూట్ మంటలు లేచి సజీవ దహనమయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం ముల్కలపల్లికి చెందిన కాలువల మల్లయ్య, పోశమ్మ (60) దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అందరికీ పెళ్లిళ్లు అయ్యాయి. అందులో రెండో కూతురు కొమురమ్మ (40)ను హుజూరాబాద్‌కు చెందిన గడ్డం కనుకయ్యకు ఇచ్చి వివాహం చేశారు. కాగా, వీరు పదేళ్లుగా రామగిరి మండలం రత్నాపూర్ పంచాయతీ పరిధిలోని రాంనగర్‌లోని అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీరికి కొడుకు కోళ్ల ట్రాలీలో పనిచేస్తుండగా, వీరు కూలీలుగా పని చేస్తున్నారు. పక్క ఊరిలో ఉండే తల్లి పోశమ్మ, కూతురు కొమురమ్మ ఇద్దరు కలిసి సెంటినరీ కాలనీలోని ఓ బిర్యానీ సెంటర్‌లో పని చేస్తున్నారు. సోమవారం తల్లీ కూతుర్లకు ఉపవాసం కావడంతో రొట్టెలు చేసుకొని తిందామని కూతురు తన తల్లిని వెంట తీసుకొని రాత్రి ఇంటికి వచ్చింది. రొట్టెలు తిన్న తర్వాత కూలర్ వేసుకొని ఒకే మంచంపై పడుకున్నారు. ప్రమాదవశాత్తూ పక్కనే ఉన్న కూలర్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటల చెలరేగాయి. అవి అంటుకొని తల్లీ కూతురు సజీవ దహనం అయ్యారు. మంచం కింద ఉన్న పెంపుడు కుక్క, కోడి కూడా మంటల్లో చనిపోయాయి. వైన్స్ పర్మిట్ రూంలో పని చేస్తున్న కొమురమ్మ భర్త కనుకయ్య రాత్రి 11గంటల తర్వాత ఇంటికి వచ్చి చూడడంతో అప్పటికే చనిపోయారు. సోమవారం తెల్లవారుజామున గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్, మంథని సీఐ బీ రాజు గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ ప్రమాదంలో పెంపుడు కుక్క మృతి చెందగా, మండల పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ పరిశీలించి నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ పరీక్షల కోసం హైదరాబాద్ పంపినట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

బాధిత కుటుంబానికి సాయం

రామగిరి అక్టోబర్ 29: రత్నాపూర్ పరిధి రాంనగర్‌లో విద్యుదాఘాతంతో మృతి చెందిన కుటుంబానికి మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు దహన సంస్కారాల కోసం రూ. 25వేలు మంగళవారం అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇక్కడ నాయకులు బర్ల శ్రీనివాస్, మాజీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కొరకొప్పుల నీరజ తులసీరామ్ గౌడ్, తోట చంద్రయ్య,ముస్త్యాల శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం, కండె పోషం ఉన్నారు.

బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 29: విద్యార్థులుగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. రాఘవాపూర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ఆగమనం 2కే24 నిర్వహించారు. ఈ సందర్భంగా మమతారెడ్డి మాట్లాడారు. జిల్లాలో న్యాక్ గుర్తింపు పొందిన మొట్టమొదటి కళాశాలగా ట్రినిటీ గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, హెచ్‌వోడీలు నటరాజన్, ప్రభాకర్, స్వాతి, పద్మిని ఆరిఫ్ పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

గోదావరిఖని, అక్టోబర్ 29: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బొగ్గు గనుల వద్ద బుధవారం యూనియన్ జెండాలను ఎగురవేసి వేడుకలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ–1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం కోరారు. భాస్కర్‌రావు భవన్‌లో మంగళవారం ఏఐటీయూసీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇక్కడ నాయకులు మాదన మహేశ్, పర్లపల్లి రామస్వామి, ఉప్పులేటి తిరుపతి, తాళ్లపల్లి శ్రీనివాస్, ఆశాల సారయ్య, గుంపుల కుమారస్వామి, సురేందర్, వినయ్‌కుమార్, రమేశ్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, Nagarapu Gangadhar S/o. Nagarapu Nadipi Gangaram (Old Name) H.No. 8-51/68, Rudrangi Rajanna Sircilla Dist. TS. My Surname was Changed To Nagaram Gangadhar S/o. Nagaram Nadipi Gangaram (New Name)
NTK-00000

కావలెను

★కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర|| సెల్: 7981054327, 7093413912
NTK-335404

పాస్‌పోర్ట్ పోయినది

★పురుమల్ల పూర్ణిమ S/o సత్తయ్య, H.No. 9-9-154/1, శ్రీహరినగర్, రోడ్ నెం.3, రాంనగర్, కరీంనగర్ మం||& జి|| నా యొక్క పాస్‌పోర్టు నెం|| N8546133 రామ్‌నగర్ నుండి గీతాభవన్ వెళ్ళుచుండగా పోయినది. దొరికిన వారు సంప్ర|| 9440568299
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి, అక్టోబర్29: పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డీ వేణు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందించారు.

బాధిత కుటంబానికి చేయూత

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 29:ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–1లో ఈపీ ఆపరేటర్‌గా పని చేసి అనారోగ్యంతో మృతి చెందిన ఎండీ సాదిక్ కుటుంబానికి తోటి ఉద్యోగులు చేయూతనందించారు. డిపార్టుమెంట్ ఉద్యోగులందరు కలిసి తమవంతుగా రూ.1 ,37,700 మంగళవారం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు గడ్డం తిరుపతి యాదవ్, డీటీ రావు, బొడిగె మల్లారెడ్డి, మల్లేశ్ యాదవ్, మురళీధరన్, చంద్రమౌళీ, వీరయ్య, ఊదరి ఓదయ్య, కే రవీందర్ పాల్గొన్నారు.

ఉరివేసుకొని కార్మికుడి ఆత్మహత్య

రామగిరి అక్టోబర్ 29 :సెంటినరీకాలనీ జోన్ –2 క్వార్టర్ ఏరియాలోని ఎస్‌టీటూ– 1265లో నివాసం ఉంటున్న సింగరేణి కార్మికుడు సర్వర్ హుస్సేన్ (39) మంగళవారం ఇంట్లో ఎవరులేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. ఏపీఏ డివిజన్‌లోని ఏఎల్పీలో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్న సర్వర్ హుస్సేన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని, చికిత్స చేయించుకున్నా జబ్బు నయం కాకపోవడంతో మానసిక వేదనకులోనై ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి శవాన్ని పోస్ట్ మార్టం కోసం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ వివరించారు.

మద్యానికి బానిసై

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 29 : రామగిరి మండలం సింగిరెడ్డిపల్లికి చెందిన నర్సయ్య (39) మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు టూటౌన్ సీఐ ఎన్ ప్రసాద్‌రావు తెలిపారు. విరాలిలా ఉన్నాయి. నర్సయ్య కొన్నేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో ఇంట్లో తరచుగా గొడవ పడే వాడు. ఈ క్రమంలోనే నాలుగురోజుల క్రితం మద్యం తాగి వచ్చి భార్యతో గొడవపడడంతో అదే గ్రామంలో ఉంటున్న ఆమె తల్లిగారింటికి వెళ్లింది. మత్తులో ఇంట్లో ఉన్న చీరెతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికునికి గాయాలు

జ్యోతినగర్, అక్టోబర్ 29: ఎన్టీపీసీ రాజీవ్‌రహదారిపై మంగళ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు కందుకూరి రాములు తీవ్రంగా గాయపడ్డాడు. విధులు ముగించుకోని స్కూటీపై ఇంటికి వెళ్తుండగా రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయం గేట్ సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని కిందపడడంతో తలకు బలమైన గాయమైంది. బాధితుడిని 108 సిబ్బంది గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు కరీంనగర్‌కు రెఫర్ చేశారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో రాములు చికిత్సపొందుతున్నాడు.

ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

సుల్తానాబాద్, అక్టోబర్ 29 : కుటుంబాల సామాజిక ఆర్థిక, విద్యా స్థితి గతులను తెలుసుకునేందుకు చేపట్టనున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఇంటింటి సర్వే సన్నద్ధతపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్‌ను ఎంపిక చేయాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అవసరమైన పరికరాలు, రూట్ మ్యాప్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇక్కడ ఎంపీడీవో దివ్యాదర్శన్‌రావు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అలీ మొద్దీన్, రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

బీసీ వసతి గృహం తనిఖీ

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 29 : రంగంపల్లిలోని బీసీ (బాలుర) వసతి గృహాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నారా, స్టడీ అవర్స్ ఎలా జరుగుతున్నాయని కలెక్టర్ ఆరా తీశారు. భోజనం నాణ్యత, హాస్టల్‌లో వసతుల సౌకర్యాల గురించి అడిగారు.

ముగిసిన క్రీడాపోటీలు

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 29: భూపతిపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విద్యాలయంలో నిర్వహిస్తున్న అండర్–19, అండర్–14 గేమ్స్, స్పోర్ట్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే విద్యాలయాల క్రీడోత్సవాలు మంగళ వారం ముగిశాయి. చివరి రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి ఎమ్మెల్యే విజయ రమణరావు హాజరై విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంజేపీ విద్యాలయాల జిల్లా కన్వీనర్ మణిదీప్తి, ప్రిన్సిపాల్ రాజేశం, నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, బల్మూ రి వెంకటరమణరావు, కల్లెపల్లి జానీ, సాయిరి మ హేందర్, అబ్బయ్యగౌడ్, రవీందర్, సతీశ్, ఉన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

కోల్‌సిటీ, అక్టోబర్ 29: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్–17 బాల,బాలికల రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. మంగళ వారం వివిధ జట్ల క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారు. కాగా, కనీస వసతులేక క్రీడాకారులు నైరాశ్యం చెందుతున్నారు. ఒకపక్క పోటీలు జరుగుతుండగానే మరో పక్క శునకాలు, వానరాల బెడదతో క్రీడాకారులు భయం భయంగా ఆడాల్సి వస్తుంది. అధికారుల నిర్వహణ లోపం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

దరఖాస్తుల ఆహ్వానం

అంతర్గాం, అక్టోబర్ 29: లింగాపూర్ ఆదర్శ పాఠశాల, కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన సివిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల బోధనకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలాని ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఎకనామిక్స్ విద్యార్హతలు కలిగి అధ్యాపకులు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో నేరుగా కళాశాలలో హాజరు కావచ్చని తెలిపారు.

డీఎంహెచ్‌వోగా అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి, అక్టోబర్29: డీఎంహెచ్‌వోగా డాక్టర్ అన్న ప్రసన్న కుమారిని నియమిస్తూ రాష్ట్ర ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ డాక్టర్ క్రిస్టియాన మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు జగిత్యాల డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్‌కుమార్ డిప్యూటేషన్‌పై పెద్దపల్లి డీఎంహెచ్‌వోగా విధులు నిర్వహించారు. డిప్యూటేషన్ రద్దు చేయడంతో తిరిగి జగిత్యాల డీఎంహెచ్‌వోగా విధులు నిర్వహించనున్నారు.

జిల్లా సంక్షేమాధికారిని కలిసిన ఉద్యోగులు

పెద్దపల్లి, అక్టోబర్29: ఇటీవల జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్‌రావును టీఎన్జీవోలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రమేశ్ పాల్గొన్నారు .

దొంగతుర్తిలో న్యాయవిజ్ఞాన సదస్సు

ధర్మారం,అక్టోబర్29: జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మండలంలోని దొంగతుర్తిలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి మాట్లాడారు. కక్షిదారులు లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదిస్తే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సైబర్ మోసాలు, వాటి తీరును వివరించారు. కార్యక్ర మంలో లీగల్ ఎయిడ్ సర్వీసెస్ చీఫ్ శ్రీనివాస్, నంది మేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నార అశోక రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం, న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు ఖనిలో బీఆర్ఎస్ సంబురాలు

గోదావరిఖని, అక్టోబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై 18,500 కోట్